ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 02-07-2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కార్పోరేట్ ఆసుపత్రుల్లో పని చేస్తున్న వైద్యులు, విదేశాల్లో స్థిరపడ్డ భారత సంతతి వైద్యులు ఏడాదిలో ఒక వారం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

2. చేనేత కార్మికులకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ కోసం సుమారు 33 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలియజేశారు.

3. కృష్ణా, గోదావరి నదుల జలాల వినియోగంపై నెలకొన్న వివాదంపై అసెంబ్లీలో చర్చించడానికి సిద్ధమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత టి. హరీష్ రావు చెప్పారు.

4. ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకం ద్వారా రాబోయే నాలుగు సంవత్సరాలలో ఉద్యోగులు, యజమానులకు లక్ష కోట్ల రూపాయలు అందించనున్నట్లు కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ తెలిపారు.

**CM-DOCTORS:**

కార్పోరేట్ ఆసుపత్రుల్లో పని చేస్తున్న డాక్టర్లు, విదేశాల్లో స్థిరపడ్డ భారత సంతతి డాక్టర్లు సంవత్సరంలో ఒక వారం పాటు రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీసం ఒక వారం పాటు సేవలందించినా రోగుల జీవితాల్లో మార్పు వస్తుందని అన్నారు. హైదరాబాద్, బంజారాహిల్స్ లో ఈరోజు 300 పడకల AIG ఆసుపత్రికి ప్రారంభోత్సవం చేసి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... అమెరికా, బ్రిటన్, తదితర దేశాల్లో పని చేసే డాక్టర్లు స్వగ్రామంలో తల్లిదండ్రులను పరామర్శించడానికి వచ్చినప్పుడు ఒక్క రోజు పాటు రోగులకు సేవలందిస్తే వారిపై ఎంతో మంచి ప్రభావం పడుతుందన్నారు.

**సౌండ్ బైట్ ... రేవంత్ రెడ్డి**

ప్రజారోగ్యాన్ని పటిష్ట పరచడానికి ప్రభుత్వం చేపట్టిన కార్యాచరణ గురించి వివరిస్తూ... ప్రస్తుతం 5 కొత్త టిమ్స్ ఆసుపత్రులు, ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణం కొనసాగుతున్నాయని చెప్పారు. మొత్తం 3 టిమ్స్ ఆసుపత్రులు, నిమ్స్ ఆసుపత్రి విస్తరణ, వరంగల్ ఆసుపత్రి నిర్మాణం ఈ సంవత్సరం డిసెంబర్ కల్లా పూర్తవుతుందని చెప్పారు. AIG ఆసుపత్రుల అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ... సికింద్రాబాద్, సెంట్రల్ హైదరాబాద్ నివాసుల దీర్ఘకాల విజ్ఞప్తి మేరకు బంజారాహిల్స్ AIG ఆసుపత్రి సిద్ధమైందని తెలిపారు.

**PN**

**చేనేత కార్మికుల రుణమాఫీ**

చేనేత కార్మికులకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ కోసం 33 కోట్ల రూపాయల మేర నిధులు మంజూరు చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలియజేశారు. దీంతో 5,691 మంది చేనేత కార్మికులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. 2017 ఏప్రిల్, 1వ తేదీ నుండి 2024 మార్చి, 31వ తేదీ వరకు అన్ని బ్యాంకులు ,

జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల్లో చేనేత వస్త్రాల ఉత్పత్తి, వృత్తి సంబంధిత కార్యకలాపాల కోసం తీసుకున్న లక్ష రూపాయల వరకు రుణాలకే ఈ మాఫీ వర్తిస్తుందని మంత్రి వివరించారు. మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాల వారీగా లబ్ధిదారుల ధృవీకరణ ప్రక్రియ పూర్తయిన వెంటనే కార్మికుల ఖాతాల్లో రుణమాఫీని జమ చేయడం జరుగుతుందని అన్నారు.

PN

**తుమ్మల**

ఇలా ఉండగా, ఈరోజు ఖమ్మం జిల్లా , రఘునాధపాలెం మండలం , చిమ్మపూడి గ్రామంలో పర్యటించి ఎస్సీ కాలని లో 80 లక్షల రూపాయల వ్యయం తో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు , 5 కోట్ల రూపాయలతో చిమ్మపూడి నుండి పండితాపురం సంత వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

పిటిసి, ఖమ్మం

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ప్రకృతి వైపరీత్యాలను సమర్ధవంతంగా ఎదుర్కొని - వీలైనంత వరకు ప్రాణ నష్టం , ఆస్థి నష్టం జరగకుండా ఉండేలా - తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ని బలోపేతం చేస్తున్నట్లు - రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దేశానికే - ఆదర్శంగా ఉండే విధంగా విపత్తు నిర్వహణ సంస్థ వ్యవస్థను రూపొందించాలని - అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ ను పునర్వ్యవస్థీకరించినట్లు - వెల్లడించారు. ఈ సంస్థకు ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా ఉంటారని - ఇందులో రెవెన్యూ , హోమ్, ఆర్ధిక, వైద్య-ఆరోగ్యం, భారీ నీటిపారుదల , రహదారులు-భవనాలు, పంచాయితీ రాజ్ , గ్రామీణాభివృద్ది శాఖల మంత్రులు సభ్యులుగానూ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెంబర్ కన్వీనర్ గాను, రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారని తెలిపారు.

PN

**ACCIDENT:**

సంగారెడ్డి జిల్లా, పాశ మైలారంలో సోమవారం నాడు సిగాచీ పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ఆ సంస్థ కోటి రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించింది. ఈ ఘటనలో 40 మంది ఉద్యోగులు మరణించారని, మరో 33 మంది గాయపడ్డారని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని, ఈ ఘటనపై దర్యాప్తుకు సహకరిస్తామని చెప్పారు. మృతులకు కోటి రూపాయల చొప్పున నష్ట పరిహారం, గాయపడిన వారికి పూర్తి వైద్య సహాయం, పునరావసం కల్పిస్తామని సంస్థ తెలిపింది. ఈ ప్రమాదానికి కర్మాగారం లోని రియాక్టర్ పేలుడు కారణమని మీడియాలో జరుగుతున్న ప్రచారం నిజం కాదని కంపెనీ  స్పష్టం చేసింది.

**PTC, SR**

**జోగులాంబ గద్వాల**

నీతి అయోగ్ లో    జోగులాంబ గద్వాల **జిల్లా**,   గట్టు మండలం దేశ    వ్యాప్తంగా  5వ స్థానం దక్కించుకోవడం సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ ఎస్ సంతోష్ పేర్కొన్నారు. ఐడిఓసి లో గట్టు ఆశావాహిక  బ్లాక్ ప్రోగ్రామ్ పై సమీక్ష నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024- 25 లో గట్టు  మండలం దేశంలో 5వ స్థానం జోన్-  3లో రెండవ స్థానం సాధించ ని చెప్పారు.

పిటిసి, గద్వాల

**HARISH:**

కృష్ణా, గోదావరి నదుల జలాల వివాదంపై అసెంబ్లీలో చర్చించడానికి సిద్దమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత టి. హరీష్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాలుకు స్పందనగా చెప్పారు. అయితే ఎటువంటి అంతరాయం లేకుండా పక్షపాతం లేని వేదికపై చర్చకు సిద్దమన్నారు. ఈరోజు ఆయన తెలంగాణ భవన్ లో విలేకరులతో మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి అపెక్స్ కౌన్సిల్

చర్చలను ప్రజలకు వక్రీకరించి చెబుతున్నారని విమర్శించారు. గోదావరి, పెన్నా, బనకచర్ల ప్రాజెక్ట్ లపై అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు ఎన్నడూ చర్చించలేదని, అయితే గోదావరిలో వృధాగా పోతున్న 3 వేల టీఎంసీల నీటిని ఉపయోగించుకోవాలని మాత్రమే సూచించారని హరీష్ రావు స్పష్టం చేశారు.

**SHANKAR**

**KISHAN REDDY:**

దేశంలో యువత రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. కాంగ్రెస్ పార్టీ విధించిన ఆనాటి ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు గడిచిన సందర్భంగా హైదరాబాద్ లో ఈరోజు KMIT లో మహిళా మోర్చా తెలంగాణ రాష్ట్ర విభాగం నిర్వహించిన పార్లమెంట్ సమావేశం నమూనా కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. రాజకీయాల్లో నైతికత, సైద్ధాంతిక భావాల వ్యాప్తి చెందాలన్న ప్రధానమంత్రి నరేంద్రమోది ఆలోచనకు అనుగుణంగా భవిష్యత్తులో వాస్తవ పార్లమెంట్ సమావేశాల్లో సమర్ధవంతంగా చర్చలు జరిపే స్థాయికి యువత కృషి చేయాలని సూచించారు.

**PN**

**MANDAVIYA ELI:**

ఉపాధి ఆధారిత ప్రోత్సాహకం పథకం ద్వారా రాబోయే నాలుగు సంవత్సరాలలో ఉద్యోగులు , యజమానులకు లక్ష కోట్ల రూపాయలు అందించనున్నట్లు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ తెలిపారు. ఈరోజు న్యూఢిల్లీలో మీడియాతో మంత్రి మాట్లాడుతూ... ఈ పథకం ప్రభుత్వ ఉపాధి కేంద్రీకృత విధానం ఫలితంగా అమలవుతుందని అన్నారు. ఈ పథకం కింద, కొత్తగా ఉద్యోగం పొందిన ఏ యువకు డికైనా సంవత్సరానికి రెండుసార్లు ఏడు వేల ఐదు వందల రూపాయల చొప్పున అందజేస్తామని తెలిపారు.

**సౌండ్ బైట్ ... మాండవీయ**

**NSD**

**WEATHER:**

తెలంగాణలో చాలా చోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంద ని వాతావరణ శాఖ తెలిపింది . ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వాతావరణ శాఖ తెలుపుతూ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

**PN**

**CRICKET:**

బర్మింగ్ హామ్‌లోని ఎడ్జ్ బాస్టన్ వేదికగా 5 టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా రెండో టెస్ట్ మ్యాచ్ భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ప్రారంభమైంది. ముందుగా టాస్ గెలిచిన ఇంగ్లాండ్ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. భారత్ తరుపున యశస్వి జైస్వాల్ , కేఎల్ రాహుల్ ఓపెనర్లుగా ఇన్నింగ్స్ ను ప్రారంభించారు. కడపటి వార్తలు అందే సమయానికి భారత్ భోజన విరామ సమయానికి 2 వికెట్ల కోల్పోయి 98 పరుగులు చేసింది.

**NSD**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:**

భద్రాద్రీ కొత్తగూడెం జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తోడు ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నది నీటిమట్టం కొంచెం పెరిగింది. ప్రస్తుతం భద్రాచలం దగ్గర 12 అడుగుల ఎత్తులో గోదావరి ప్రవహిస్తోంది. మరోవైపు కిన్నెరసాని ప్రాజెక్టుకు కూడా వరద ఉధృతి పెరిగింది. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 407 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 396 అడుగులకు చేరుకుంది. సుమారు 3 ,500 క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉందని అధికారులు తెలిపారు.

పిటిసి, భద్రాద్రీ కొత్తగూడెం

**FLIGHTS:**

హైదరాబాద్‌లో ప్రతికూల వాతావరణం, వర్షాల కారణంగా అనేక డొమెస్టిక్ విమానాలు దిగలేకపోవడంతో సమీప నగరాలకు మళ్లించాల్సి వచ్చింద ని హైదరాబాద్ రాజీవ్ గాంధి విమానాశ్రయ అధికారులు తెలిపారు. నిన్న రాత్రి ప్రతికూల వాతావరణం కారణంగా ఒక అంతర్జాతీయ విమానం కూడా రద్దైంది. మొత్తం ఐదు ఇండిగో విమానాలను దారి మళ్లించారు. ప్రస్తుతం కార్యకలాపాలు సాధారణంగా కొనసాగుతున్నాయని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

**PN**

**TTD:**

కొన్ని సామాజిక మాధ్యమ వేదికలలో తిరుమల హోటల్ ప్రైజెస్ డిటైల్స్ పేరుతో చక్కర్లు కొడుతున్న సందేశం పట్టి బూటకమని, కల్పితమని తిరుమల తిరుపతి దేవస్థానం స్పష్టం చేసింది. ఇటువంటి తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించింది. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారిక వెబ్ సైట్ www.tirumala.org ద్వారా లేదా కాల్ సెంటర్ నంబర్ 1800 - 425 - 4141 ద్వారా మాత్రమే సమాచారం తెలుసుకోవాలని టిటిడి భక్తులకు సూచించింది.

**DESK**

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 2ND JULY, 2025**

**SDP:HR** **(Released at 16:20)** **PAGE NO: 01**

**KISHAN REDDY:** Union Minister Kishan Reddy today said that the youth across the country should actively participate in politics. Addressing a mock parliament session organised by Mahila Morcha Telangana State unit on the occasion of 50 years of Congress Emergency at KMIT in Hyderabad today, Kishan Reddy said Prime Minister Narendra Modi's vision is to introduce ethical and principled politics. He said youth participating in this mock parliament must strive to reach the level required to debate effectively in the actual Parliament in the future. The Minister said the country is implementing the Constitution drafted by Dr Babasaheb Ambedkar in letter and spirit. However, in 1975, during Indira

Gandhi's regime, the Constitution was set aside, civil rights were suppressed, press freedom was curtailed, and a state of emergency was imposed. PN 11

**TTD:** Tirumala Tirupati Devasthanam (TTD) today stated that a message named "Tirumala Hotel Prices Details" is being widely shared on a few social media platforms and the information is completely fabricated. In a statement, the TTD cautioned that it will take legal action against those who take devotees for a ride with such false information. Devotees are requested to seek information only through official TTD website(www.tirumala.org) and its Call Centre (18004254141). DESK 6

**CM-DOCTORS:** Chief Minister Revanth Reddy appealed to doctors working at corporate hospitals in State and Indian-origin doctors settled abroad, to dedicate at least one week every year to serve at government hospitals in the State. He said even a week of their time spent at a government hospital in Telangana can change lives. He was addressing the gathering at the inauguration of a new 300-bed AIG Hospitals facility in Banjara Hills in Hyderabad today. He highlighted doctors based in the US, UK, and other countries often return home to visit their families, and even a single in-person consultation during such visits can significantly impact patients. The Chief Minister outlined government's roadmap for strengthening public healthcare, with five new TIMS hospitals currently under progress including Osmania General Hospital in Goshamahal. He said all the three TIMS, NIMS expansion and the Warangal hospital will be ready by December 2025. D. Nageshwar Reddy, chairman of AIG Hospitals, said the new Banjara Hills branch is a response to longstanding requests from residents of Secunderabad and central Hyderabad. PN 14



**ACCIDENT :** Sigachi Industries Limited today announced an ex gratia of 1 crore rupees to families of those who were killed in accident at its Unit at Pashamylaram facility in Sangareddy district on Monday. In a statement, the company said the accident had resulted in loss of 40 employees and left 33 others injured. The management stated it will offer support to families and cooperating with ongoing investigation and regulatory compliance processes. It assured that families of deceased would receive one crore rupees as ex-gratia compensation, while those injured would be provided full medical care and rehabilitation support. The company clarified that accident was not caused by a reactor explosion at the plant, as mentioned in sections of the media. The firm added that operations at the Pashamylaram plant would remain suspended for approximately 90 days.

Meanwhile, one more body of a worker was recovered at the blast site this afternoon, taking the number of recovered bodies to 37. Superintendent of Patancheru government hospital Srinivas Reddy said total number of bodies brought in from blast site stands at 37 as of today. PTC/SR 15

**WEATHER:** Light to Moderate Rain or Thunder showers Very likely to occur at MANY places over Telangana. Heavy Rain is very likely to occur at isolated places in Adilabad, KomaramBheem Asifabad, Mancherial, Nirmal, Nizamabad, Jayashankar Bhupalapally, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Mahabubabad, Warangal, Hanamkonda, Medak, Kamareddy districts of State. A yellow alert has been issued. Thunderstorm accompanied with Lightning is very likely to occur at isolated places in ALL districts of State. PN 7

**FLIGHTS:** Due to bad weather and rains in Hyderabad several domestic flights were unable to land and had to be diverted to nearby cities. One international flight was also cancelled due to bad weather in its origin city yesterday night. A total of five IndiGo flights were diverted. Flight 6E 638 from Bengaluru to Hyderabad was diverted to Vijayawada, while flights 6E 6528 from Kolkata, 6E 6166 from Lucknow, 6E 471 from Jaipur and flight 5326 from Mumbai were all diverted to Bengaluru. Airport officials said the diversions were carried out in the interest of passenger safety. Airport officials noted that operations currently are normal. PN 8



**MANDAVIYA ELI :** Labour and Employment Minister Mansukh Mandaviya today said that one lakh crore rupees will be provided to employees and employers over the next four years through the Employment Linked Incentive (ELI) scheme. Talking to media in New Delhi, the Minister said the scheme is the result of the employment-centric policy of the government. He added that under the scheme, any youth who has secured a new job will be given seven thousand five hundred rupees twice a year. (S**B) NSD 7**

**CRICKET:** In Cricket, India were ______ for ____ against England on day one in the second test of the Anderson-Tendulkar Trophy series at Edgbaston in Birmingham a short while ago. Earlier, England led by skipper Ben Stokes won the toss and opted to bowl. Team India made three significant changes to their playing XI. Jasprit Bumrah has been rested, paving the way for pacer Akash Deep to make his debut. Both teams wore black armbands to honour Wayne Larkins, the former England cricketer who recently passed away. Larkins, played 13 Tests and 25 One Day Internationals. NSD 7